# 'కోట్ల-కెయి'ల అడ్డ 'డోన్' గడ్డ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఫంక్షన్‌హాల్‌వరకు రోడ్‌షో.. జరిగింది. అడుగడుగునా బాణసంచా పేల్చుతూ, అభిమానులు చిందులు తొక్కుతూ ర్యాలీలో పాల్గొనగా రోడ్డు కిరువైపుల ప్రజ లకు టాప్‌లేని వాహనంపై నుంచి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, రాఘువేంద్రరెడ్డి, మాజీ ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌లు అభివాదం చేస్తూ కన్పించారు. మాజీ జడ్పీటిసి వై నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశానికి కోట్లసూర్యతోపాటు మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి, తనయుడు పత్తికొండ ఇన్‌చార్జి శ్యాంబాబు, కోట్ల తనయులు రఘుబాబు, నివేదితమ్మ, మాజీ ఎంఎల్ఏలు డోన్ కోట్ల సుజాతమ్మ, ఆదోని మీనాక్షినాయుడు, పాణ్యం గౌరు చరిత, ఇన్‌చార్జి మంత్రాలయం తిక్కారెడ్డి, ఎంపి అభ్యర్థి కెఎ సుబ్బారెడ్డి, మాజీ ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌లు హాజరై ప్రసంగించారు.

**భవిష్యత్ కోసమే ఎంఎల్ఏగా పోటీ: కోట్ల సూర్య**

డోన్ ప్రాంత ప్రజల భవిష్యత్, భావితరాలకు ఉపాది ఉద్యోగ అవకాశాల కోసం, అభివృద్ధి పథంలో నడిపించడం కోసమే డోన్‌నుంచి పోటీచేసేందుకు అంగీకరించానని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిని కోట్ల కెయి కుటుంబాలు దశాబ్దాల కాలంనుంచి డోన్‌లో చేసాయని తాము మాత్రమే చేసామనడం సరికాదని అన్నారు. పిల్లలకు ఉద్యోగాలు లేవని వారికి భవిష్యత్ చూపే మార్గం ఆలోచించాలని గుర్తించినట్లు చెప్పారు. ఇది పూర్తిగా దోపిడీ ప్రభుత్వమని రాక్షసపాలన, సైకో పాలననుంచి ప్రజలను విముక్తులను చేయాలన్నారు. పూర్తిగా వైకాపా ప్రభుత్వం దోపిడీ ప్రభుత్వమన్నారు. 45రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని విజ్ఞప్తిచేసారు. డోన్ ప్రాంతాన్ని కరువుబారిన పడకుండా కాపాడుకునేందుకు తాను పోటీచేస్తున్నట్లు చెప్పారు. తనను స్వేచ్ఛగా ఎవరైనా ఏ సమయంలోనైనా కలవవచ్చని కోట్ల సూర్య చెప్పారు.

**సోదరుడిని గెలిపించి చంద్రబాబుకు గిఫ్ట్ ఇద్దాం:: డిప్యూటీ సిఎం కెయి**

జగన్‌కు ఒక్కఛాన్స్ ఇచ్చారని ఇక తొక్కేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని కెయి క్రిష్ణమూర్తి అన్నారు. సోదరుడు కోట్ల సూర్యను గెలిపించి చంద్రబాబుకు డోన్ ప్రజలు గిఫ్ట్ ఇవ్వాలన్నారు. జగన్ కోడికత్తి కేసు డ్రామాను ఆడి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు. చంద్రబాబును జైలుకు పంపిన జగన్‌కు ఓటేస్తారాయని ప్రశ్నించారు. జగన్‌ను పదవితోపాటు అవినీతికేసుల్లో జైలుకు పంపి ప్రతీకారం తీర్చుకోవాలని చెప్పారు. వివేకానందరెడ్డి హత్య, షర్మిల ఆస్థి వివాదాలు ఎందుకు జగన్ చేసారో తెలుసాయని కెయి ప్రశ్నించారు.

**డోన్‌ను ఇక వీడేదిలేదు...ఇల్లుకట్టి ఇక్కడే ఉంటాం: కోట్ల రఘుబాబు**

కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి వెల్తారని బావిస్తున్నారని, ఎన్నికల తర్వాత మళ్ళీ వెళ్లిపోతారన్న బావనను రాఘవేంద్ర తన ప్రసంగంలో కొట్టిపాడేసారు. ఒకే మాటలో ముక్కుసూటిగా తన నిర్ణయాన్ని ఒకటే లైన్‌తో చెప్పి ముగించారు. డోన్ నియోజకవర్గంను ఇక వీడి పోయేదిలేదని, ఇక్కడే సొంతిల్లి నిర్మించి నివాసాన్ని ఏర్పాటుచేసుకుంటామని ప్రకటించారు.

**మాకుమాత్రమేనా ఒక్కసీటు నిబందన?... కెయి ప్రభాకర్**

కోట్ల కెయి కుటుంబాలకు మాత్రమేనా ఒక్కసీటు నిబందనయంటూ మాజీ ఎంఎల్‌సి కెయి ప్రభాకర్ పార్టీ అధినేత చంద్రబాబు పేరును ప్రస్తావించ కుండా పార్టీలోని అందరికీ వర్తిస్తుందాయని ప్రశ్నించారు. ఇప్పటికీ చాలా నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లాలో ఉన్నాయని తనకు పోటీచేసేందుకు సీటును సోదరుడు కెయి, కోట్ల సూర్యలు ఇప్పించాలని కోరారు. ప్రకాష్‌రెడ్డిని గెలిపించేబాద్యత డోన్ ప్రజలదైతే తనకు సీటు ఇప్పించే బాధ్యత వారిద్దరిదేనని చెప్పారు. అంతేగాకుండా ఇన్నిరోజులు ఇన్‌చార్జిగా చేసిన దర్మారం సుబ్బారెడ్డికి రెండేళ్ళ కాలానికి కోట్లు ఖర్చు అయ్యాయని చెప్తున్నారని రెండేళ్ళకే అంత ఖర్చు అయితే దశాబ్దాల కాలంగా రాజకీయంచేస్తూ పదిపర్యాయాలు ఎన్నికల్లో పాల్గొన్న మాకెంత ఖర్చు అయ్యిండాలని చలోక్తులు విసిరారు. కోట్ల వర్గీయుడికి ఎందుకు నేరుగా కోట్లనే పోటీచేసేందుకు తీసుకవచ్చామని అన్నారు. రెండు కుటుంబాలు కలసి డోన్‌ను అభివృద్ది చేసాయన్నారు.

**కోట్ల-కెయిల అడ్డ డోన్ గడ్డ: కోట్ల సుజాతమ్మ**

రెండు కుటుంబాలకు డోన్ నియోజకవర్గం అడ్డాయని కోట్ల సుజాతమ్మ అన్నారు. తాను ఎంఎల్ఏగా ఉన్న హయాంలో చేసిన అభివృద్ధిపై బహిరంగంగా చాలెంజ్ చేసారు. తాగునీటికోసం 32కోట్లతో జిడిపి ప్రాజెక్ట్, బ్రిడ్జి, కొత్తగా కాలనీలు ఎన్నో చేసాయని అది కేవలం ఎంఎల్ఏగా ఉంటూ చేసానని చెప్పారు. తాము మాత్రమే అభివృద్ది చేసామని చెప్పడం తగదని ఎవరికోసం ఆ పనులు చేసారో అందరికీ తెలుసన్నారు. పార్టీలోకి వచ్చేవారిని భయపెట్టాలని చూస్తున్నారని అది మంచిపద్దతి కాదని అన్నారు. మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ గుడిపాడు వెంకటరెడ్డి పార్టీలోకి చేరాలని వస్తుంటే 5జీపుల్లో వచ్చి అడ్డుకున్నారని చెప్తూ ఎవ్వరూకూడా భయపడకండని అర్ధరాత్రికూడా అండగా వుంటానని చెప్పారు. అందరి లెక్కలను తేల్చే సమయం వస్తుందని అప్పుడు లెక్కలు తేల్చుతానని బావోద్వేగంతో ప్రసంగించారు.

**పాపం ఇన్నాళ్ల నీళ్లుకూడా లేవా: కెయి శ్యాంబాబు:**

డోన్ ప్రలచు ఇన్నిరోజులు తాగేందుకు నీల్లుకూడా లేవాయని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై వ్యంగ్యంగా మాట్లాడారు. ఏది ఏమైనా కోట్లను గెలిపించాలని చెప్పారు. ఎన్నో అభివృద్ధి తమ కుటుంబాలు చేసాయని వాటిని విస్మరించి వారు చేసిన అభివృద్ధితోనే ప్రజలు బ్రతుకుతున్నట్లుగా చెప్తున్నారని ఇది తగదని చెప్పారు. సభలో జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, మద్దిలేటి, బ్రహ్మయ్య తదితరులు మాట్లాడారు.

**కోట్ల సూర్యను ఆశీర్వదించండి: మీనాక్షి, తిక్కారెడ్డి, గౌరు, బత్తిన, కెవి సుబ్బారెడ్డిలు**

కోట్ల కుటుంబం చేయని పదవులు అంటూ ఏమీ లేవని అయితే డోన్ ప్రాంత ప్రజల బాగోగుల కోసం ఎన్నో పరా యయాలు ఎంపిగా చేసిన కోట్ల సూర్య డోన్‌కు వచ్చారని ఆయనను ఆశీర్వదించాలని మాజీ ఎంఎల్ఏలు మీనాక్షినాయుడు, గౌరు చరితమ్మ, ఇన్‌చార్జిలు తిక్కారెడ్డి, ఎంపి అభ్యర్థి కెవి సుబ్బారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు, కోత్రికె ఫణిరాజ్, వలసల రామక్రిష్ణలు కోరారు. సభలో టిడిపి నాయకులు టిఇ కేశన్నగౌడ్, తొప్పెల శ్రీనివాసులు, కోత్రికె ఫణిరాజ్, శ్రీనివాసులు, రామసుబ్బయ్యభూమా నాగన్న తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో కోట్ల నివేదితమ్మ, ఓబులాపురం శేషిరెడ్డి, నల్లమేకలపల్లి భాస్కర్‌రెడ్డి, ఎరుకలిచెర్వు శివ, ఓంప్రకాష్, బైసానిరాజు, స్థానిక నాయకులు చంద్రపల్లి లక్ష్మినారాయణ, శీలం భాస్కర్‌నాయుడు, కొత్తపల్లి రంజిత్, విజయ్‌భట్, టిడిపి లీగల్ అడ్వయిజర్ శ్రీనివాసభట్, చంద్రపల్లి ఆచారి, సి నాగేశ్వరరావు, లారీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గోనెగండ్ల మార్చి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో శుక్రవారం ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హజరయ్యారు. 244 మంది విద్యార్థులకు గాను 236 మంది విద్యార్థులు హాజరయినట్లు చీప్ సూపరెండుంట్ సురేష్ తెలిపారు. 9 గంటలలోపు విద్యార్థులు పరీక్షా కేంద్రంకు హజరయ్యారు. కొందరు సమయం దగ్గర పడుతుండటంతో పరుగుపరుగున పరీక్షా కేంద్రంకు వచ్చారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతంలో 144 సెక్షన్‌ను పోలీసులు విధించారు.



## అనాథ వృద్దులకు అన్నదానం

**చాగలమర్రి, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని నగాళ్లపాడు గ్రామ సమీపంలోని అనాథ వృదాశ్రమంలో వృద్దులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ముల్లా ఎం.ఎస్. అన్సర్ బాషా జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జెట్టి నాయకులు, ప్రచార కార్యదర్శి గఫార్, తెలుగు యువత అధ్యక్షులు మాబులాల్‌ల ఆధ్వర్యంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీడీపీ యువనాయకులు అజీమోహిద్దీన్, షమీవుద్దీన్ ఆధ్వర్యంలో అనాథ వృద్దుల మధ్య కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అలాగే స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి నరసింహులు, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, బషీర్, మౌలాలి, అనిఫ్, టైలర్ బాషా, జెట్టి సుధాకర్, పట్టణ అధ్యక్షులు ముల్లా షబూల్ మొహిద్దీన్, అజీమ్, మినరల్ వాటర్ ప్లాంట్ ఓనర్ బారిక్ చామల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన వ్యవసాయాధికారి

**సిబెళగల్, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని కొండాపురం, గుం డ్రేవుల, ముడుమాల గ్రామాల్లోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పురుగుల మందుల శాంపిల్స్‌ను తాడేపల్లిగూడెం, గుంటూరు, విశాఖపట్నంనకు పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన డీలర్లతో మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. ఈపాస్ ద్వారా రైతులకు ఎరువులు అందించాలని తెలియజేశారు. అదే విధంగా ఎమ్మార్పీ రేట్లకు కన్నా అధికంగా అమ్మిన యెడల వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళి



**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఎస్సీ హాస్టల్ వద్ద మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ బనగానపల్లె మండల అధ్యక్షులు ఏ.మహేష్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు శివన్నారాయణ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు శ్రీను మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వర్గీకరణ పోరుబాటలో అసువులబాసిన అమరవీరులకు, వారి త్యాగాలకు మాదిగ జాతి ఎప్పుడు రుణపడి ఉంటుందని వారు తెలిపారు. జాతి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం అసువులుబాసిన అమరవీరులు అనుకున్న వర్గీకరణ సాధించబోతున్నామన్నారు. మాదిగ మరియు మాదిగ ఉపకులాల ప్రతి బిడ్డ విద్యావంతుడు అయ్యేంతవరకు పోరాడుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సాదుకొట్టం చంద్రమాదిగ, హరిరామకృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ, పవన్ మాదిగ, బాబు మాదిగ, మహేంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహాసేన రాజేష్ టిక్కెట్‌ను రద్దుచేయాలి

**కర్నూలు విద్య, మార్చి 1, ప్రభాతవార్తః**

ఎంతో పవిత్రమైన బ్రహ్మణ జాతిని, బ్రహ్మణ మహిళలను కించపరుస్తు బ్రహ్మణ మనోభావాలను కించపరుస్తు గతంలో అనుచిత వ్యాఖ్యాలు చేసిన పశ్చిమ గోదావరి జిల్లా పి గన్నవరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మహాసేన రాజేష్ అభ్యర్థిత్వాన్ని రద్దుచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు, రాష్ట్ర వ్యవహారాల కన్వీనర్ పసుపుల మురళీకష్ణ, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మంకాల కృష్ణకాంత్ శర్మలు డిమాండ్ చేశారు.

## బీసీ జనార్ధన్‌రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించి .. ప్రమాణం చేసిన అత్తార్ జాహీద్ హుస్సేన్



**బనగానపల్లె, మార్చి1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పవిత్ర స్థలమైన ఆస్థానం వద్ద వైసీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించి శుక్రవారం 4 గంటలకు తన అన్న ఫిదాఉసేన్ చావుకు తనకు ఎలాంటి సంబంధంలేదని ఆస్థానం వద్ద ప్రమాణం చేయడం జరిగింది. అనంతరం ఆస్థానం హజరత్ అబ్బాస్ అషుర్‌ఖానాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. అనంతరం వైసీపీ మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ మాట్లాడుతూ తన అన్న ఫిదా ఉసేన్ మరణానికి తనకు ఎలాంటి సంబంధంలేదని అదే తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్న బీసీ బాలతిమ్మారెడ్డి ఆత్మహత్య చేసుకోని చనిపోవడం జరిగిందని చెప్పారు. వారి అన్న మరణానికి బీసీ జనార్ధన్‌రెడ్డికి ఎటువంటి సంబంధంలేని ఆస్థానం వద్ద ప్రమాణం చేయాలంటూ నేను విసిరిన ప్రతిసవాల్‌ను బీసీ జనార్ధన్‌రెడ్డి స్వీకరించలేదని దీన్ని బట్టి చూస్తే బీసీ బాలతిమ్మారెడ్డి చావుకు బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రత్యక్ష కారకుడని దీన్ని బట్టి తెలుస్తుందని చెప్పారు. ఒక మాజీ శాసనసభ్యునిగా, నియోజకవర్గ నాయకుడిగా ఏదైనా ఒకరి మీద ఆరోపణలు చేయాలంటే వాటి మీద నిజనిజాలు కనుక్కొని ఆరోపణలు చేస్తే బీసీ జనార్ధన్‌రెడ్డికి తగుతుందని అత్తార్ జాహీద్ ఉసేన్ హితవు పలికారు. బనగానపల్లె నియోజకవర్గం ప్రజల మీద బీసీ జనార్ధన్‌రెడ్డి కపట ప్రేమ చూపడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలు, నాయకుల మీద కూడా కపటప్రేమ చూపించి కేవలం ఎన్నికల అవసరాలు కోసం వాడుకోవడం జరుగుతుందని చెప్పారు. 2024 ఎన్నికల్లో కూడా బీసీ జనార్ధన్‌రెడ్డికి ఓటమి తప్పదని తెలిపారు. ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులు మాట్లాడుతూ ఒక మసీదుకు ఇమామ్‌గా పనిచేస్తున్న అత్తార్ జాహీద్ ఉసేన్ మీద అసత్య ఆరోపణలు చేయడం బీసీ జనార్ధన్‌రెడ్డికి తగదని హితవు పలికారు. ఏదైనా ఒకరు మీద ఆరోపణలు చేయాలి అనుకున్నప్పుడు వాస్తవాలు, నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని తెలిపారు. లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, వైసీపీ కార్యదర్శి పెద్దన్న, మజీద్ పేషిమాంలు ఖాజీవాడ మజీద్ పేషిమాం మహబూబ్ మియా, అరాఫత్, హాఫీజ్ రఫి, అత్తార్ అఖిల్ ఉసేన్, రిటైర్డ్ ఎస్ఐ షేక్ ఉసేన్, అవుకు రామన్న, ఎంపిటిసి పోలూరు వెంకటసుబ్బయ్య, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, గౌండా నాగరాజు, సూరా కిషోర్, శివనందినగర్ ఆసిఫ్, సునార్ ఆసిఫ్, గాజుల వలి, అలీ ఉసేన్, అనిల్, ఇలాహీ హోటల్ రఫి, హాజీ ఉసేన్, ముర్తుజా ఉసేన్, అలీ అబ్బాస్, అబ్బాస్ ఉసేన్, సాబ్జాన్, మహమ్మదా, మహబూబ్, ఫోటోస్టూడియో బాషా, తిరుపాల్ గౌడ్, సత్యంరెడ్డి, కలాం, మహేది ఉసేన్, కరీం, పాన్‌బీడ వలి, రసూల్, సెల్‌పాయింట్ రజాక్, జైను, షాషా, గోరేసా, టైలర్ ఖాజా ఉసేన్, మెకానిక్ సయ్యద్ ఉసేన్, పట్టణ ముస్లిం మైనార్టీసోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## షియా ముస్లింలను బీసీ ఈ కేటరిగిలో చేర్చాలని ఎమ్మెల్యే కాటసానికి వినతి

**బనగానవల్లె, మార్చి1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన షియా ముస్లిం సామాజిక వర్గానికి సంబంధించిన మతస్థులు అందరు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శు క్రవారం కలిసి షియా సామాజికవర్గంను బీసీ-ఈ కేటగిరిలో చేర్చే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ షియా ముస్లిం సామాజిక వర్గాన్ని బీసీ-ఈ కేటగిరిలో చేర్చే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షియా ముస్లిం మతస్థులు గురువయా సయ్యద్ అలి అబ్బాస్, సయ్యద్ ముర్తుజా ఉసేన్, సజాత్ ఉసేన్, సాబ్జాన్, కొండపేట అబ్బాస్, లిఖాయాత్, షియా ముస్లిం మతస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ప్రజాపోరు యాత్ర

**కర్నూలు విద్య, మార్చి 1, ప్రభాతవార్తః** కర్నూలులో భారతీయ జనతాపార్టీ చేపట్టిన ప్రజాపోరు-2 కార్యక్రమం విజయవంతం అయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్నివార్డులతో పాటు కర్నూలు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరిస్తు అవగాహన కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమవని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్, అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, శ్రీను, బాలకృష్ణలు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** ఋత్విక్కులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు. బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్థంభం మీదా పతాకావిష్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రికరిస్తారు. దినికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీదా కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్దం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షంలో పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే భేరీపూజ కూడా నిర్వహించబడింది. ఈ భేరీపూజలో డోలు వాధ్యానికి పూజదికాలు జరిగాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల అలాపనతో ఆయా దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసారు. ధ్వజస్తంభం మీదా ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గుణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్దతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయంలో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

## సీట్ల సర్దుబాట్లపై బి.జేపి క్లియర్

**(మొదటి పేజీ తరువాయి ) :** అయితే వారు మాత్రము చాలా క్లియర్‌గా ఉన్నారు. పొత్తు అయితే 30 అసెంబ్లీ స్థానాలతో పాటు 10యంపి స్థానాలు కావాలని కండీషనలు పెట్టారు. ఇందులో కోసం వారు పట్టు బిగిస్తునే ఉన్నారు. వాటిని ఒపుకుంటు పొత్తు లేక పోతే చిత్తే అనే రీతిలో హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులను చర్చించడానికి జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 22న డిల్లీ టూరు ఉండేది కాని ఉన్నటుండి అ టూర్ వాయిదా పడింది. వాయిదాక కారణాలు పలువిదాలుగా చెబుతున్నా అంతిమంగా వారు పెట్టిన కండీషనలు ఒప్పుకుంటే డిల్లీ రావలి లేక పోతే అవసరము లేదనే రీతిలో బిజెపి ఉన్నట్లు సమాచారము. పొత్తు ఒప్పుకుంటే విశాఖ, విజయవాడ, నర్సాపనురము రాజమండ్రి, హిందూపూర్, రాజంపేట, తిరుపతి, ఏలూరు, ఒంటోలు, కర్నూలు స్థానాలను బిజేపి డిమాండు చేస్తుంది. కాని ఇక్కడ ఏ యంపి స్థానములోనే అపార్టికి కనీసము 100ఓట్లు కూడా పడవు కాని సటు కావాలనే దీమాలో ఉంది. వారు కోరిన విదముగా చంద్రబాబుల ఒప్పుకుంటే బిజేపి రడీ లేక పోతే పరిస్తితి తారు మారు అవుతుందనే రీతిలో బిజెపి ఎపిలో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తుందనే అరోపనులు ఉన్నాయి. మొత్తం మీద బిజేపి వురీ క్లియర్ 30 అసెంబ్లీ, 12 యంపి స్థానాలు ఇస్తే రెడీ అంటోంది దానిక పవన్ చంద్రబాబు, లోకేష్ ఒపుకుంటే తాము ఒకే అంటున్నారు. బంతి ఇప్పుడు చంద్రబాబు కోర్టులో ఉంది. దానిని ఎలా బౌలింగ్ చేస్తారనేదే అసులు సమస్యలు. అందుకోసమే శనివారము ప్రకటించిన స్థానాలు కేవలము 99 మాత్రమే అందులో తెలుగు దేశం 94 మాత్రము మిగలతా 5స్థానాలు జనసేనకు సంబందించినవి ఇంకా 76 స్థానాలు పెండింగులో ఉన్నాయి. అయితే అసెంబ్లీ సీట్లు మాత్రమే ప్రకటించారు కాని యంపి స్థానాలు ఒక్కటి కూడా ప్రకటించక పోవడమేపై సర్వత్రా చర్చ జరుగుతుంది కేవలము బిజేపి పొత్తు తేలందే వాటిని ప్రకటించక కూడదనే ఉద్దేశ్యంతో విడుదల చేయలేదనే వాదనలు ఉన్నాయి. మరి బిజేపి డిమాండ్ల తండ్రి కొడుకులు, పవన్‌లు పొత్తా? లేక చిత్తా చూద్దాం ఏమి జరుగుతుందో?

## శివయ్యా... ఈ దారి.. రాత మారదా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వెన్నకి వచ్చి మరో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. సుదురా ప్రాంతాల నుంచి ప్రయాణికులు, ఆర్‌టిసి బస్సులతో పాటు ఇతర వాహనాలలో తరుచుగా ఈ రహాదారి పై ప్రయాణించాల్సి ఉంది. దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కరించడంలో పాలకులు, అధికారులు, విపలమవుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. శుక్రవారం మళ్లీ ఘాట్ రోడ్డులో మరో ప్రమాదం చోటు చేసుకుంది. కర్నూలు - గుంటూరు జాతీయ రహాదారిపై రోళ్ళపెంట మొదటి మలుపు ఘాట్ రోడ్డు దగ్గర శ్రీశైలం వెళ్తున్న ఆర్‌టిసి బస్సు లారీ రెండె ఎదురెదురుగా డీ కొన్నడంతో రోడ్డుకు అడ్డంగా బస్సు లారీ నిలచిపోవడంతో ట్రాఫిక్ భారీ స్థాయిలో అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు ప్రత్యేకంగా ఘాట్ రోడ్డులో నరకం చూడాల్సి వచ్చింది. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తాదులు శివయ్యా... మారదా ఈ దారి రాత అని వేడుకుంటున్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది మోటర్ వెహికల్ అధికారులు స్పందించి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ఘాట్ రోడ్డులో డ్రైవర్లకు భద్రత కల్పిస్తూ ప్రయాణికులను సురక్షంగా గమ్యస్థానాలకు తీసుకెళ్లే విదంగా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని శివభక్తులు, ప్రయాణికులను అధికారులను వేడుకుంటున్నారు. ఘాట్ రోడ్డులో ఏ వాహనం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఎవరికి అంతు చిక్కడం లేదు. చివరికి సమాచారం ఇచ్చేందుకు టెలిపోన్ కమ్యూనికేషన్ లేకుండా పోయింది. ప్రతి సంవత్సరం ఉగాదికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తాదులు వందల సంఖ్యలో వాహనాలతో పాటు తరలి వెల్లనున్నారు. రక్షణ భద్రత లేని రహదారులతో వాహనదారుల జీవితాలతో చలగాటం ఆడుతున్న అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. నేతల మాటలు కోటలు దాటేలే అసెంబ్లీలో మాట్లాడడమే తప్పా ఆచరణ చేయడంలో శూన్యంగా మారిందని చెప్పవచ్చు. ఘాట్ రోడ్డులో అధికంగా కొండ పైకి వాహనాలు వెళ్లే క్రమంలో డ్రైవింగ్ వేగం తగడంతో ప్రమాదాలు జరగడానికి కారణాలు కినిపిస్తున్నాయి. తరుచుగా సమస్యను పరిష్కరించాలని శివభక్తులు, ప్రయాణికులు ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు.

## బ్రాహ్మణ సంఘం ఎన్నిక చెల్లదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహించాలంటే నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఆ విషయంపై ఎలాంటి ప్రకటణ ఇవ్వకుండా కొందరు మాత్రమే కలిసి ఎన్నికలు నిర్వహించుకున్నారని, నిబంధనలు పాటించకుండా చేసిన ఎన్నిక చెల్లదని వారు అన్నారు. ప్రస్తుతం ఆపద్దర్మ కమిటీగా కొనసాగుతున్న వారు ఎన్నికలు జరుపుతామని ప్రకటించకుండా... వారికి వారే ఒక గుంపుగా ఏర్పడి వారిలో వారే కమిటీ సభ్యులుగా ప్రకటించుకున్నారన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య పరిధిలో పద్ధతిలో జరిగిందని వారు అన్నారు. కావున ఈ ఎన్నిక చెల్లదని బ్రాహ్మణ ఐక్యవేదిక తీర్మానించింది. ఈ ఎన్నిక రద్దు చేసి పద్ధతి ప్రకారం బైళాను అనుసరించి ఎన్నికలు నిర్వహించాలని ఐక్యవేదిక లోని వారు తీర్మానించారు. కాగా కోర్టు వ్యవహారంపై కూడా వారు మాట్లాడారు. కోర్టులో ఉన్న వివాదం సంబంధించి సభ్యుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని అలా తీసుకోకుండా వారికి వారే నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఏది ఏమైనా కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అంటే ఒక ప్రత్యేకత ఉందని... అలాంటి ప్రత్యేకతను ఇలాంటి చౌకబారు రాజకీయాలతో చెడగొట్టకూడదని వారు తీర్మానించారు. ఈ విషయంలో బ్రాహ్మణ సంఘంలోని మెజారిటీ వర్గం ఐక్యవేదిక తరపున ఉందని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవి ప్రసాద్, మారుతీ శర్మ, రామరాజు, ఎస్ చంద్రశేఖర్, శ్యాంసుందర్ శర్మ, గౌరీ పెద్ది శేషు, కృష్ణకాంత్, రామకృష్ణ, సుబ్రహ్మణ్య ప్రసాద్, మురళి, ఎం రాజశేఖర్, ప్రదీప్ కుమార్, శరత్ బాబు, రాధాకృష్ణ, రవిచంద్ర శర్మ, ఆనందరావు, కే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రధమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**బండిఆత్మకూరు, మార్చి 1, ప్రభాతవార్తః** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటరు పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్షకు 201 మంది విద్యార్థులకు గాను 192 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షాకేంద్రాలను ప్లయింగ్‌స్క్వాడ్ రామన్, హరిచంద్ర ప్రసాద్, సిట్టింగ్ స్క్వాడ్ మురళీమోహన్‌రెడ్డిలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలని చూచిరాతలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు




**ఆత్మకూరు మార్చి 1 ప్రభాతవార్త :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ , లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ మరియు సొసైటీ ఫర్ సోషియల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూల్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని బైర్లూటి గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆత్మకూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ .సుధాకర్ ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ . రేఖామణి , వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఖాజ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో విజేతలైన ప్రథమ,ద్వితీయ, తృతీయ,ఇద్దరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. మొదటి ఇరవై మంది కి సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు .శంకరయ్య సురేష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి కి అవసరమైన బ్యాంకింగ్,పొదుపు మరియు సమ్మేళనం యొక్క శక్తి,సైబర్ పరిశుభ్రత,ఆర్థిక ప్రణాళిక బడ్జెట్ పొదుపు డిజిటల్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ పథకాలు సుకన్య సమృద్ధి యోజన పథకం అటల్ పెన్షన్ యోజన వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల టీచర్స్ . రుబీన,.రాజేశ్వరి, వెంకటమ్మ,. నాగస్వామి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు. అన్నదానం

**కర్నూలు మార్చి 1 ప్రభాతవార్త :**

పేద ప్రజలకు. రైల్వే స్టేషన్ లో.. బస్టాండ్ లో. అన్నదానాన్ని. పంచిపెట్టి మానవత్వాన్ని.. మనిషిగా. చాటుకున్న. డేవిడ్. బబ్బులు . పుట్టినరోజు. సందర్భంగా. ఇటువంటి మంచి పనులు ప్రతి ఒక్కరము చేసి ఆ యువ స్టూడెంట్ లాగా. ఆదర్శంగా మనమందరం మానవత్వంతో పేద ప్రజలకు. సహకరించాలని. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ . ఎస్తేర్ . విజయభారతి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఉరకలు..పరుగులు

**- పరీక్షల గడువు నిమిషంతో దూర విద్యార్థుల ఆత్రం..**
**- పరీక్షలను రాసేందుకు ఇంటర్ విద్యార్థుల ఫీట్లు..**
**- ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలు..**



**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి అధికారులు నిర్ణయించిన సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినట్లైతే పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశం లేదనే నిబంధనతో ఇంటర్ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉరుకులు, పరుగులు పెట్టారు..శుక్రవారం ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలనే ఆతృతతో కెటాయించిన కేంద్రాలకు చేరుకునేందుకు ప్రయాస పడ్డారు. అంతేకాక కేంద్రానికి చేరుకున్నప్పటికి పరీక్ష హాలు గురించి బోర్డులో తమ నంబర్లను తెలుసుకునేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా విద్యార్థినీయులు తమ నంబర్లను తెలుసుకునేందుకు పలు ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనా సకాలంలో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.. ఇక కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబందించి 254 మందికి గానూ 142 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.. 112 మంది పరీక్షలకు సమయం అయిపోయిందని గైర్హాజరైనట్లు తెలుస్తోంది.. అలాగే నారాయణ కశాశాలలో 240 మంది విద్యార్థులకు గానూ 226 మంది హాజరై పరీక్షలకు హాజరయ్యారు..కేవలం 14 మంది మాత్రమే పరీక్షలకు హాజరు కాలేకపోయారు.. రెండు కేంద్రాలకు సంబందించి 126 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిసింది.. ఇక పరీక్ష హాలులో సిసి కెమెరాలను అమర్చడంతో పాటు విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించారు. మంచినీటి వసతిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆరోగ్య కార్యకర్తను కూడా నియమించారు. విద్యార్థులకు పరీక్షలు రాసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా బెంచీలను ఏర్పాటు చేసారు. జంబ్లింగ్ పద్దతి కింద ఈ సారి నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నారాయణ కళాశాలలో పరీక్షలు రాస్తున్నట్లు, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు నారాయణ కళాశాలలో పరీక్షలను రాస్తున్నారు.. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు.. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రసాయనశాస్త్ర విభాగంలో విద్యార్థులకు స్పైకింగ్ స్కిల్స్



**కర్నూలు విద్య, మార్చి 1, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగంలో విద్యార్థులకు స్పైకింగ్ స్కిల్స్ హైదరాబాద్ వారిచే ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ అకాడమిక్ ప్రాజెక్ట్సు మరియు రసాయనశా స్త్రంలో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య బి సుధీర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకు పరిమితం కాకుండా పారిశ్రామిక మరియు పరిశోధన సంస్థలతో అనుసంధానం కావాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ అంకన్న, స్కిల్స్ సంస్థ ప్రతినిధులు వెంకటేష్, ప్రవీణ్ డా.ఎ జయరాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎవరు ఏ పార్టీలో చేరితే మాకేమి



**చాగలమర్రి, మార్చి1, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ముత్యాలపాడు బస్టాండ్‌లో ఉన్న లాలు బైక్ గ్యారేజీని వైసీపీ నాయకులు ఖాళీ చేయించి కడుపుకొట్టారని ఆళ్లగడ్డ టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ఆరోపించడం పట్ల మండల వైసీపీ ఉపాధ్యక్షులు ఎం.ఖాదర్ బాషా,మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్‌లు తీవ్ర అభ్యంతరం తెలిపారు.శుక్రవారం స్థానిక మహబూబ్‌వలి కాలనీలోని వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ స్థలం మాకు సంబంధించి అయిన కూడా గత పది నెలల కింద వేరే నిర్మాణం చేపట్టుకోవాలని లాలుకు చెప్పడం జరిగిందని ఇప్పటికిప్పుడు టీడీపీలో చేరడం వల్ల తాము ఖాళీ చేయించామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మేము ఆ స్థలంలో నిర్మాణం చేపట్టాలని గతంలో పది నెలల కిందటనే అనుకొని అతనికి ఖాళీ చేసి వేరే చోట చూసుకోవాలని చెప్పామని కాని అతను ఖాళీ చేయకుండా ఇన్ని రోజులు ఉండి తన సొంత విషయాల కోసం తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం పార్టీ నాయకుల వద్ద నుండి తమ పై ఆరోపణలు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.నాయకులు కూడా ఈ విషయం పూర్తిగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని సలహా ఇచ్చారు.ఎవరు ఏ పార్టీలో చేరితే తమకేందుకని తెలుగుదేశం పార్టీలో చేరడం వల్ల ఇప్పటికిప్పుడు ఖాళీ చేయమని చెప్పినమని చెప్పడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు.నాయకులు కూడా విలేకరుల సమావేశం నిర్వహించేటప్పుడు ఏ విషయం పైన అయినా పూర్తిగా తెలుసు కోని మాట్లాడితే బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ,మండల వైసీపీ యువజన సంఘం అధ్యక్షులు,వార్డుమెంబర్ పెయింటర్ షరీఫ్,ఎంపిటిసి ఫయాజ్,వార్డు సభ్యుడు బురానుద్దీన్, విద్యాకమిటీ చైర్మన్ అబ్దుల్లా,గేట్ల మాబు,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ,మాబు సున్నా,షబ్బీర్,జిలాని బాషా తదితరులు ఉన్నారు.

## అమ్మో..నిలువెత్తు మైసూర్‌పాక్..

**:-కోసిగి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భారీ మైసూర్‌పాక్..**
**:-వారం రోజుల పాటు కష్టపడి తయారు చేసిన వీరభద్ర..**



**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త :** జాతరకు వెళ్లే వారు తప్పని సరిగా తినుబండారాలతో పాటు తీపి పదార్థాలను కూడా తీసుకునేలా మిఠాయి అంగళ్లవాళ్లు మిఠాయిలను ఎంతో సుందరంగా తీర్చి దిద్ది అంగళ్లలో ఉంచుతారు.. ఇలాగే కోసిగి జాతర సందర్భంగా వీరభద్ర అనే దివ్యాంగుడు జాతరలోకి వచ్చే పర్యాటకులను ఆకట్టుకోవడం కోసం ఏకంగా 16 అడుగుల ఎత్తుగా మైసూర్‌పాక్‌ను తయారు చేసాడు.. చూసే వారు అమ్మో అతి పెద్ద మైసూర్‌పాక్ అంటూ లొట్ట లేసుకుంటా తీసుకుంటున్నారు.. కోసిగికి చెందిన దివ్యాంగుడు వీరభద్ర మిఠాయిలు తయారు చేసేవాడు.. ఇందులో భాగంగా కోసిగిలో జరిగిన శ్రీరేణుక యల్లమాంబ రథోత్సవం సందర్భంగా ప్రత్యేక మిఠాయిని తయారు చేయాలని సంకల్పించి ఏకంగా 65 కిలోల శనగపిండి 65 కిలోల పంచదార, 5కిలోల నెయ్యితో పాటు గోడంబి, ద్రాక్షలతో 16 అడుగుల మేరకు మైసూర్‌పాక్‌ను వారం రోజుల పాటు ఇంటిల్లిపాటు కష్టపడి చేసినట్లు వీరభద్ర తెలిపారు.. అంతే కాక మద్యలో మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్రస్వామిని అమర్చడంతో చూసేవారికి ఎంతో భక్తితో పాటు ఆసక్తికరంగా మారింది.. దీంతో పోటీపడి ఈ మైసూర్‌పాక్‌ను కొనుగోలు చేయడం జరిగింది..తాను కష్టపడి తన ఇష్టదైవమైన శ్రీరాఘవేంద్రస్వామిని దృష్టిలో ఉంచుకుని ఈ మైసూర్‌పాక్‌ను తయారు చేసినట్లు, ఈ పనితనం తమ ఇంటిదైవమైన శ్రీరేణుకా ఎల్లమ్మకే చెందుతుందని తెలిపారు..చూసిన వారంత అమ్మో మైసూర్‌పాక్ అంటూ ముక్కుమీద వేలువేసుకోవడం పరిపాటైంది.

## ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభము



**వగిడ్యాల, మార్చి 1,ప్రభాతార్త :** 2023-24 విద్యాసంవత్సరానికి నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నందికొట్కూరు శ్రీనంది జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఎపి .మోడల్‌స్కూల్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపీసి, సిఈసీ చదువుతున్న 32మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అదేవిధంగా ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసి, బైపీసి, సీఈసి చదువుతున్న 40మంది విద్యార్థులు శనివారం నందికొట్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాలపరీక్షాకేంద్రంలో పరీక్షలకు హాజరతున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. స్థానిక మహాత్మాగాంధీ కస్తూర్బా బాలికల విద్యాలయంలోప్రథమ సంవత్స ఇంటర్మీడియెట్ చదువుతున్న 6మంది విద్యార్థినీలు నందికొట్కూరు శ్రీనందిజూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలురాయడం జరిగిందనీ ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. అదేవిధంగా శనివారం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు 10మంది శనివారం పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలిక పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎంపిసి, బైపీసి చదువుతున్న 70మంది విద్యార్థినీలు నందికొట్కూరు శ్రీనందిజూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాశారనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం చదువుతున్న బైపీసి, ఎంపిసి చదువుతున్న 71మంది విద్యార్థినీలు శనివారం శ్రీనంది కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

## ప్లాట్ల రిజిస్ట్రేషన్‌తో లబ్దిదారులకు సర్వహక్కులు

**:-టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి**



**మంత్రాలయం, మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ళు ప్రభుత్వం మంజూరు చేసింది.ఇంటి స్థలాలు పొందిన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేస్తుండడంతో లబ్దిదారులకు సర్వహక్కులు లభిస్తాయని టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జగనన్న కాలనీలో మంజూరైన 550 ఇంటి స్థలాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాయలంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోయినా రూ.లక్షలు మంజూరు చేయించి లబ్దిదారులకు ఇంటి స్థలాలు అందించడం జరిగిందన్నారు.కావున ఇంకా ఎవరైనా ఇంటి స్థలాలు మంజూరు కాకపోతే రెండవ విడతలో వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశన్ని లబ్దిదారులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,వైస్ ఎంపిపి రాఘవేంద్ర నాయకులు మల్లికార్జున,జనార్దన్‌రెడ్డి,ఉప సర్పంచ్ పరమేష్,డిటి రాఘవేంద్ర,ఎంపిడిఓ మునెప్ప,విఆర్‌ఓ భీమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేత



**నంద్యాల క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నంద్యాల పట్టణానికి చెందిన 7 మంది లబ్దిదారులకు రూ.7,25,500ల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు. లబ్దిదారుల తరుపున ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాల శాసన సభ్యులు రవిచంద్రకిశోర్‌రెడ్డికి, నందా ్యల లీగల్‌సెల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ప్రత్యేక ధన ్యవాదాలు తెలిపారు. ఈసందర ్భంగా అడ్వకేట్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ అనారోగ్యకారణాలతో ఇబ్బంది పడుతున్నవారికి ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని రోగాలకు చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కుల రూపంలో అందజేయడం జరిగిందన్నారు. అందుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, పిల్లి కిరణ్ కుమార్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో వ్యాయామ పరికరాల ఏర్పాటు





**కొలిమిగుండ్ల, మార్చి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వారి ఆధ్వర్యంలో వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారు.మండలంలోని ఇటిక్యాల,కనకాద్రిపల్లె,చింతలాయిపల్లి,కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారు.వీటి విలువ సుమారు రూ.12లక్షలు ఉంటుందని రామ్‌కో సిమెంట్ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు వెల్లడించారు.పాఠశాలల్లో మౌలిక వసతులు,విద్యార్థుల క్రీడా పరికరాలు,వ్యాయామ పరికరాలు తదితర వాటిని అందజేసి కొలిమిగుండ్ల మండలంలో విద్యాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులతోపాటు పాఠశాలల అభివృద్ధికి సైతం రామ్‌కో సిమెంట్ పరిశ్రమ తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## టీజీ భరత్‌పై 30 సంవత్సరాల తరువాత తప్పుడు ప్రచారాలు - దళిత జేఏసి నాయకులు



**కర్నూలు న్యూసిటీ, మార్చి 1, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని టీజీ టిడిపి కరూ ్నలు దళిత జేఏసి నాయకులు మండిపడ్డారు. ధర్నాచౌక్ వద్ద దళిత జేఏసి అధ్వర్యంలో నేతలందరు శుక్రవారం నిరసన చేపట్టారు. కర్నూలు మండలం మామిదాలపాడు గ్రామంలోని 231/1 సి సర్వే నంబరులో 33 సెంట్ల స్థలం తమ నాయకుడు టీజీ భరత్‌కు చెందినదని తెలిపారు. అయితే ఈస్థలాన్ని టీజీ భరత్ అక్రమంగా రిజిష్టర్ చేసుకున్నారని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. టీజీ భరత్ ఈస్థలాన్ని 30 సంవత ్సరాల కిందట కొన్నారని వెల్లడించారు. కర్నూలులో టీజీ కుటుంబం నిజాయితీ ఏంటో అందరికి తెలుసన్నారు. వాళ్ల అక్రమాలు, అన్యాయాలు చేయరని వెల్లడించారు. ఎన్నికల సమయంలో టీజీ కుటుంబంపై అరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. టీజీ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. టీజీ భరత్‌కు ప్రజల్లో వస్తున్న అదరణ చూసి ఓర్వలేని నాయకులే తప్పుడు అరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు నుండి టీజీ భరత్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. అసత్య అరోపణలు చేయకుండా నిజమైన అధారాలు ఉంటే కోర్టులో తెల్చుకోవాలని హితువు పలికారు. స్వార్థప్రయోజనాల కోసం టీజీపై బురద జల్లితే ఊరుకోం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జీ అర్షద్,లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసెట్టి శ్రీనివాసులు, దళిత నాయకులు, దేవా, గున్నా మార్క్, పోతురాజు రవికుమార్, పాల్‌రాజ్, రాజ్‌కుమార్, జూటూరు రవి, సురేంద్ర, పవన్, సాయి, చినమ్మి, ఈశ్వర్, అనిత, పెంచలయ్య శాంతమ ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు సబ్జిడీ రుణాలు మంజూరు చేయండి



**నంద్యాల,హస్పటల్ ,మార్చి 1ప్రబాతవార్త :** రాష్టంలో ఉన్న గిరిజనుల అబివృద్ధి కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఎటువంటి బ్యాంకు లింకేజితో సంబందము లేకుండా రుణాలు మంజారు చేయాలని రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు రాజు నాయక్ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు వెంకటమురళిని కోరారు.శుక్రవారము విజయవాడలో గిరిజన శాఖ డైరెక్టర్ల చాంబరులో అయను కలిసి వినతి పత్రము అందించారు. ఈసందర ్భముగా రాజునాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఇప్పటికి వెనుక బాటుకు గురిఅవుతున్నారని సంక్షేబాబివృద్ధికి తోడ్పాటు అందించేందకు ఉపాది కల్పనలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పథకము మంజూరు చేపసి ఎటువంటి బ్యాంకు లింకేజి లేకుండా ఎస్‌టి కార్పరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని అయన కోరారు.

## అదుపుతప్పి బోల్తాపడ్డ లారీ

**:-తృటిలో తప్పిన ప్రమాదం**



**మాధవరం(మంత్రాలయం), మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఎనర్జీ అండ్ ప్రైవేట్ లిమిటెడ్(ఎంఐఈపిఎల్) వద్ద ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడింది.అదృష ్టవశాత్తు లారీలో ఉన్న వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు.వివరాల మేరకు గుజరాత్‌రాష్ట్రానికి చెందిన ఓలారీ ఫ్యాక్టరీలో నుండి పైపులు తీసుకెళ్ళడానికి వచ్చింది.పైపులు తీసుకొని వెళుతున్న సమయంలో లారీ రోడ్డుపై అదుపుతప్పి పక్కనున్న పొలంలో పడింది.అదృష్టవశాత్తు లారీలో ఉన్న వ్యకు్తలకు గాయాలు కాకపోవడంతో ప్రాణాలతో బయటపడి ఊపిరి పీల్చుకున్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**- 15 బాకు ్సలు,ఓ వాహనం అదుపులోకి - ఒకరిపై కేసు నమోదు**
**- నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



**మాధవరం(మంత్రాలయం), మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు మాధవరం ఎస్ఐ జి.కృష్ణమూర్తి శుక్రవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు మంత్రాలయం మండలం పరమాన్‌దొడ్డి తాండ గ్రామానికి చెందిన బోయ లేపాక్షి అనేవ్యక్తి కర్ణాటక నుండి ఓ వాహనంలో మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నామన్నారు.వ్యకి్త వద్దనుండి సుమారు రూ.50,600 విలువచేసే 15 బాకు ్సల మద్యాన్ని స్వాధీనం చేసుకునా ్నమన్నారు.1440 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.వీరివెంట ఏఎస్ఐ బందేనవాజ్ సిబ్బంది వీరేష్,వీరాంజినేయులు తదితరులు ఉన్నారు.

## మల్యాలలో పొలం బడి



**నందికొట్కూరు, మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్యాల గ్రామంలో ఆత్మ సౌజన్యంతో ఎన్.ఎఫ్.ఎస్.పథకం కింద పొలంబడి యొక్క క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిపిడి ఆత్మ శ్రీలత, ఏడిఏ విజయశేఖర్, డి.ఆర్.సి.టి.ఏ.శశిధర్‌రెడ్డి మాట్లాడుతు పొలంబడిలో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి పొందాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందులో రక్షక పంటలు ఎర్రపంటలు, మిత్ర పురుగులు రక్షించుట మరియు సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కలిమున్నిషా, అర్బీకే సిబ్బంది పార్వతి, యం.పి.ఇ.ఓ.లు, రైతులు పాల్గొన్నారు.

## చెన్నయ్యస్వామి మృతి పార్టీకి తీరనిలోటు : టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మాధవరం(మంత్రాలయం), మార్చి 1,ప్రభాతవార్త:** మండల పరిధి లోని మాధవరం గ్రామానికి చెందిన టిడిపి క్యార్యకర్త చెన్నయ్యస్వామి మృతి టిడిపి పార్టీకి తీరనిలోటని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శుక్రవారం మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని తిక్కారెడ్డి పరామర్శించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. చెన్నయ్యస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.భవిష్యత్‌లో చెన్నయ్యస్వామి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వీరివెంట బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నారు.

## ముస్లింలు చట్టసభల్లో స్థానం సాధిస్తేనే

# సమస్యల పరిష్కారం



- ఐక్య ఉద్యమాలతోనే హక్కుల సాధన సాధ్యం
- దేశంలో 90 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు
- వక్ఫ్ బోర్డుకు ఐఏఎస్, గ్రూప్ I, 2 అధికారులను నియమించాలి
- ఎమ్మార్పీఎఫ్ డిమాండ్లను రాజకీయ పార్టీలు మేనిఫెస్టో ప్రకటించాలి

**ఆదోనిటౌన్, మార్చి01, ప్రభాతవార్త;** దశాబ్దాలుగా అణిచివేతకు గురవుతున్న ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలన్నా, సంపూర్ణంగా హక్కులు సాధించాలన్నా చట్టసభల్లో అత్యధికం స్థానం సాధిస్తేనే సాధ్యమవుతుందని, ఇందుకోసం ముస్లింలు ఐక్యమత్యంతో ఉద్యమించాల్సి నఅవసరం ఎంతైనా ఉందని ముస్లిమ్స్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం రాత్రి 10;30 గంటల వరకు ఆదోని పట్టణంలోని షాహిజామియా (పెద్ద) మసీదు వెనకభాగంలో ఉన్న మసుదియా ఉన్నత పాఠశాల మైదానంలో భారీ ఎత్తున ముస్లిం గర్జన ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, కర్నూలు నగరాలకు చెందిన ప్రముఖ ముస్లిం నాయకులు హాజరై తమ సందేశాన్ని వినిపించారు. గర్జన మహాసభకు ఆదోని పట్టణంలోని ఆయా వార్డులకు, కౌతాళం, కోసిగి మండలాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బహిరంగ సభలో ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఆదోనిలో ముస్లిం గర్జన నిర్వహించడంపై అనేకమంది అనేక రకాలుగా ఆలోచిస్తూ చివరకు ముస్లిం నాయకులు, ప్రముఖ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, చివరకు ముస్లిం సమాజం సైతం ఈ గర్జన ఎందుకు నిర్వహిస్తున్నారని సతమతమవుతున్నారని పేర్కొన్నారు. తాను వ్యాపారీత్యా దేశవ్యాప్తంగా పర్యటిస్తాని, దేశలంలో కేవలం 10 శాతం మంది మాత్రమే ధనవంతులు ముస్లింలలో ఉన్నారని, మిగిలిన 90 శాతం పేదరికంతో సతమతమవుతున్నారని, తమ పిల్లలకు చదువు చెప్పించలేక పెళ్లిళ్లు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు సహాయ కార్యక్రమంలో చేపట్టామని, తాను ఒక్కడే ఎంత చేయలనని ముందుగా ప్రభుత్వాల నుంచి రావాల్సిన హక్కులను, వాటాలను సాధించుకోవడమే లక్ష్యంగా తాను ఈ ఎంఆర్‌పీఎఫ్‌ను స్థాపించి ముస్లింలను హక్కుల సాధనకై చైతన్యవంతులు చేయడానికి ఇప్పటికే కర్నూలులో సభ నిర్వహించామని, నేడు ఆదోనిలో నిర్వహిస్తున్నామని, ఈ ఎమ్మార్పీఎఫ్ ఉద్య మం ఇక కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆకలితో ఉన్నప్పుడే బభజనం చేయాలని, ఎన్నికలు వచ్చిన ప్పుడు మా సమస్యలను సాధించుకోవడానికి ఉద్యమించా లని సమస్యలను రాజకీయ పార్టీలు తమ యొక్క మేనిఫె స్టోలో ప్రకటించేవిధంగా ఉద్యమాలు ఉదృతం చేయాలని ఎమ్మార్పీఎఫ్ యొక్క ప్రతి డిమాండ్‌ను ఆయా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో ప్రకటించేవిధంగా వాణి వినిపించాలన్నారు. భారతదేశానికి 400 సంవత్సరాలపాటు పరిపాలించిన నవాబులు ముస్లింలని, అలాగే స్వాతంత్ర్య పోరాటంలోనూ బ్రిటీష్ వారిని ఎదురించి పోరాడి వేలాదిమంది స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వక్ ్ఫ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఐఎఎస్ అధికారులను, గ్రూప్-1, 2 అధికారులను జిల్లా స్థాయిలో నియమించాలన్నారు. ఈ ముస్లిం మహాగర్జనకు ముఫ్తీ అబ్దుల్ రహమాన్, సాజిదా సికిందర్, సయ్యద్‌రోషన్ ఆలీ, తాటిపాడు బాబు, అప్జల్‌సాహెబ్, సయ్యద్ ముర్తుజా ఖాద్రి, ఎంఆర్‌పీఎఫ్ యూత్ నాయకులు సయ్యద్‌సోయాబ్ ఖాద్రి, ఆదోని పెద్ద మసీదు ప్రధాన ట్రస్టీ సాదీ రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



**బనగానపల్లెరూరల్, మార్చి1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంతోపాటు శంఖరావం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శంఖరావం కిట్లను తేదేపా నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వం అధికాంరలోకి రాగానే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు వారికి నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతిని కూడా అందిస్తామన్నారు. అదే విధంగా తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు పాఠశాలలకు వెలుతున్నారో అంత మందికి సంవత్సరానికి రూ. 15వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1500లు అందించడంతోపాటు మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతన్నకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి రైతన్నను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు పూర్తి ఉచితంగా అందజేసి పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బిసిలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాలుగా బిసిలకు అండగా ఉంటామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ తేదేపా అధికారంలోకి రాగానే అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పేదలను సంపన్నులను చేసే పీ4 ఐదేళ్లల్లో కనీసం రెట్టింపు ఆదాయం చేసే విధంగా తేదేపా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీటన్నింటిని క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లు ప్రతి ఇంటికి వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించి వాటి పై అవగాహన కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యంపై యుద్ధానికి మేం సిద్ధం

**-నిషేధానికి నువ్వు సిద్ధమా తేల్చుకో జగన్‌మోహన్‌రెడ్డి!**

**-ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య**




**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అధికారం కోసం నువ్వు ఓట్లు వేయించుకోవడానికి నువ్వు సిద్ధం అంటే గతంలో మహిళా లోకానికి ఇచ్చిన హామీని మద్యం నిషేదించకపోవడంపై నీపై యుద్ధానికి మేం సిద్ధం. అధికారంలో వచ్చిన వెంటనే మద్యాన్ని నిషేదిస్తానన్న వాగ్దానానికి వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల జిల్లా సమితి అధ్వర్యంలో మద్యాన్ని నిషేదించాలని కోరుతూ స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి సాయిబాబానగర్ వద్ద ఉన్న మద్యం షాపు నందు ధర్నా నిర్వహించగా మద్యం షాపు యాజమాన్యం హుటా హుటిన మద్యం షాపు మూసి వేసి బయటకు వెళ్లడం జరిగింది. అనంతరం మహిళా సమాఖ్య నాయకురాలు రజిత, షమీం బేగం, లక్ష్మీదేవిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు మహిళా లోకాన్ని ఉద్దేశించి రాష్ట్రంలో మద్యపానం నిషేదిస్తామని చెప్పి హామి ఇచ్చి అది నేరవేరకపోగా అధికార పార్టీ నాయకులతో కల్తీమద్యాన్ని తయారు చేయించి అమ్మకాలు చేయడం వల్ల మద్యం తాగిన వారు మరణించడంతో తాళితెగిన మహిళల ఉసురు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తగులుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామిల్లో భాగంగా మద్యపానాన్ని నిషేదించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో మహిళలే నీకు తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హసినా, నారాయణమ్మ, లక్ష్మీదేవి, ప్రమీల స్వాతి, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీరస్వామి దేవస్థానం నుండి పట్టువస్త్రములు సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 1, ప్రభాతవార్త :** శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని మొదటి రోజు శుక్రవారంనాడు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం వారిచే శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను ఈఓ ఎం.వి.నాగేశ్వర రావు, ప్రధానార్చకులు సంబందం గురుక్కుల్ సమర్పించారు. మధ్యాహ్నం పట్టువస్త్రాలతో ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, ఉభయ దేవాలయాల ప్రదానార్చకులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, ఐ.ఎన్.వి.మొహన్ తదితరులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వీరు సంప్రదాయబద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి వేదపండితులు వేధశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి వారికి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి -శాప్ చైర్మన్



**నందికొట్కూరు, మార్చి 1, ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభమైనందున పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వై.సి.పి.నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రెండు నీటి ట్యాంకర్లను బైరెడ్డి సిద్దార్థరెడ్డి ప్రత్యేక పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చోట్ల నిరంతరాయంగా ట్యాంకర్లతో నీటిని అంధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డా.దారా సుధీర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్లు, కో-ఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి



**కర్నూలు, మార్చి 01, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 4వ తేదిన జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేయనున్న సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. జగన్నాథగట్టు పై నిర్మించనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్, సభా వేదిక ఏర్పాట్ల పె జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న పైలాన్, సభా వేదిక ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి సుమారుగా రెండు వేల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని అందుకనుగుణంగా ఏర్పాట్లను చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. పైలాన్ కు ఇరువైపుల బ్యాక్ డ్రాప్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో లెవెలింగ్ పనులను జిల్లా ఇంఛార్జి మంత్రికి కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ హెలిపాడ్, వేదిక, సభా ప్రాంగణం లెవెలింగ్ పనులను రేపటి లోపు పూర్తి చేయాలని, పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ సురేష్ బాబు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు ఏపి అటవీశాఖ శుభవార్త



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి01, ప్రభాతవార్త :** శ్రీశైలంలో శుక్రవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఏపి అటవీశాఖ తిపి కబురందించింది. ఈ నెల 1 వ తేది నుండి 11 వ తేది వరకు నల్లమల్ల ఘాట్ రోడ్డు, టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లో రాత్రి వేళల్లో వాహనాలు తిరిగేందుకు అనుమతి మంజూరు చేసిందని ప్రకాశం జిల్లా దోర్నాల అటవిశాఖ ఫారెస్ట్ రైంజ్ అదికారి ఇ.విశ్వేశరరావు తెలిపారు. అటవిశాఖ నియమ నిబందనలు ప్రకారం రాత్రి వేళ్లలో 9గంటలు దాటిన తరువాత దోర్నాల నుండి ఉధయం 6 గంటల వరకు శ్రీశైలంకు ఎటువంటి వాహనాలను అనుమతించరని తెలిపారు. ఆత్మకూరు నుండి, దోర్నాల మీదుగా శ్రీశైలంకు రాత్రి వేళల్లో వాహనాలు నిరభ్యంతరంగా భక్తులు రాకపోకలు నిర్వహించుకోవచ్చునని తెలిపారు. శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యాంలో ఈ నిర్ణయంను ప్రకటించడం జరిగిందని వివరించారు. అయితే వాహనదారులు అనుమతి లబించింది కధా అని అతివేగంతో వాహానాలు నడుపకుండా నెమ్మదిగా, వన్యప్రాణులకు ఎటువంటి హనీ కలిగించకుండా ప్రయాణించాలని పేర్కన్నారు.

## రంకెలేసిన ఎద్దు..

**:-గిరక పోటీలను ప్రారంభించిన మురళీమోహన్‌రెడ్డి..**



**కోసిగి, మార్చి 1, ప్రభాతవార్త :** ఎద్దుల బండికి గిరక వేసి ముందుకు పరిగెత్తేందుకు ఎద్దులు రంకెలు వేసాయి..కోసిగిలో శ్రీ రేణుకా యల్లమాంబ రథోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం ఎద్దుల బల ప్రదర్శనలో భాగంగా ఎద్దుల బండి గిరక పోటీలు ఆసక్తికరంగా జరిగాయి..తొలిసారిగా కోసిగిలోని భూగేని చెరువు సమీపంలో జరుగుతున్న ఈ ఎద్దులబండి గిరక పోటీలను చూసేందుకు గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు.. మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నతో కలసి ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. కాగా పోటీలకు సిద్దంగా ఉన్న ఎద్దుల బండ్ల రైతులకు సంబందించి లాటరీ పద్దతిలో ఎద్దుల రైతులను ఎంపిక చేసారు.. అనంతరం బల ప్రదర్శన ఇచ్చే గిరక బండ్లక మురళీమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి గిరక బండి ఎక్కి పోటీలను ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా రైతులు నిర్వహిస్తున్న ఈ పోటీలు రానున్న రోజుల్లో ఇంకా విస్తరించి జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించే స్థాయికి ఎదగాలన్నారు..ఇందుకు మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, యువ నాయకులు ధరణీధర్‌రెడ్డిలు సహకారం అందించి ప్రోత్సాహిస్తారని తెలిపారు.. కాగా ప్రస్తుతం జరుగుతున్న ఈ గిరక ఎద్దుల బండి పోటీలకు సంబందించి ఎంఎల్ఎ సహకారంతో మొదటి బహుమతిగా రూ. 21వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 15వేలు, తృతీయ బహుమతిగా రూ. 10వేలు, నాల్గో బహుమతిగా రూ. 5వేల నగదులను అందించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాడిగేని వీరేష్, మాజీ జెడ్‌పిటి దళవాయి మంగమ్మ, ఉరుకుంద ఈరన్న బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, నాడిగేని రాముడు, శివారెడ్డి, లోకారెడ్డి, పోటీల నిర్వహకులు, పాల్గొన్నారు.

## సియంపర్యటన ఏర్పాట్లు లోటురాకుండా చూడండి -కలెక్టరు



**నంద్యాల, మార్చి 1, ప్రభాతవార ్తప్రనిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 4వ తేదిన బనగానపల్లెకు వస్తున్న సందర్భముగా పర్యటలో ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు పడగ్బందీగా చేపట్టాలని అదికారుకలు కలెక్టరు శ్రీనివాసులు అదేశాలు జారీ చేశారు. శుక్రవారము తన చాంబరులో అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర బ్ుముగా అయన మాట్లాడుతూ సియం పర్యటన ఏర్పాట్లు ప్రణాళి ప్రకారము చేయాలని చెప్పారు. మఖ్యమంత్రి పర్యటన సాఫీగా జరిపించడానికి ప్రతి ఒక్కరు శ్రమించాలని కోరారు. ప్రోటోకాల్ ప్రకారము అదికారులకు అప్పగించిన పనులు బాద్యతాయుతముగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ ల్యాండు అయ్యె ప్రదేశములో ప్రోటోకాల్ ప్రకారము అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేయకుండా వాటరింగ్ పెద్ద ఎత్తున చేయాలని అర్అండ్‌బి ,అగ్నిమాపక అదికారులను అదేశించారు. విద్యుత్ అంతరాయము లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడముతో పాటు అవసరమైన జనరేటను సిద్దంగా ఉంచుకోవాలని ఎపిఎస్పిడిసిఎల్ అదికారులకు సూచించారు. హెలిప్యాడ్ మీటింగు సమీపాల్లో ఏర్పాట్లు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్దంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అసుపత్రి వైద్యాదికారులను అదేశించారు. గ్రీన్ రూమ్ సభావేదిక విజటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అహార పదార్థాలతో కల్తీ లేకుండా జాగ్రతగా చెక్ చేయాలిని పుడ సేఫ్టీ అదికారులను కలెక్టరు అదేశించారు. సభావేదిక ప్రాంతములో ప్రాపర్‌గా త్రాగు నీటి వసతి మొబైల్ టాయిలెట్లుఏర్పాట్లు చేయాలని అర్యడబ్యుయస్ అదికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యుటి సీఓ సుబ్బారెడ్డి డిఆర్‌డిఎ పిడి శ్రీదరరెడ్డి అర్డివో శివారెడ్డి అర్‌డబ్యుస్ ఎస్ఈ మరోహర, అర్టిఓ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టిన టి.సుధాకర్‌రెడ్డి



**నందికొట్కూరు, మార్చి 1, ప్రభాత వార్త:** పట్టణ మున్సిపల్ కమీషన ర్‌గా టి.సుధాకర్‌రెడ్డి శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలలో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న పి.కిషోర్ రాయదుర్గం బదిలి కావడంతో ఆయన స్థానంలో తిరుపతిలో ఆడిట ర్‌గా పనిచేస్తున్న టి.సుధాక ర్‌రెడ్డి బదిలిపై ఇక్కడకు వచ్చారు. భాధ్యతలు చేపట్టాక మర్యాద పూర్వకంగా చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ మినీ మ్యానిఫెస్టో పేదలకు వరం : గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, మార్చి 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో పేదలకు వరం అని టీడీపీ రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలు తాండవిస్తున్నాయని, సంక్షేమం పేరుతో అతి కొద్ది మందికి ఆర్థికసాయం చేస్తున్నారన్నారు. కరెంటు బిల్లులు, ఇంటి విస్తీర్ణంతో పాటు పలు సాకులు చూపుతూ ఇచ్చే పథకాలు కూడా బంద్ చేశారన్నారు. చాలాచోట్ల వికలాంగులకు సైతం నిబంధనల పేరుతో పెన్షన్‌ను నిలిపివేయడం సిగ్గుచేటన్నారు. వికలాంగత్వం వున్న వారికి నిబంధనలు ఏమిటని ప్రశ్నించారు. ఎన్నో యేళ్ల నుంచి వికలాంగుల కోటా కింద పెన్షన్ పొందే వికలాంగులు ఈ ప్రభుత్వంలో అనర్హులుగా పేర్కొనడంతో పెన్షన్ రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారితో పాటు అర్హత గల ప్రతి వారికి పెన్షన్లు చంద్రబాబునాయుడు అందజేస్తారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పాలని జయసూర్య కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, భాస్కరరెడ్డి, ముర్తుజావలి, జాకీర్‌హుసేన్, సత్తార్‌మియ్యా, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం...ఎర్రకోట



**నందవరం, మార్చి 1, ప్రభాతవార్తః** సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోనకలదిన్నె, సోమలగూడూరు 1సచివాలయం, రైతు భరోసా భవనాలను ప్రారంభోత ్సవం చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఎక్కడా లేదని ఇటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే సేవలు అందించాలనుకోవడం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన విధానానికి హర్షిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి ఒక సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేవిధంగా చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మిగనూరులో బుట్టా రేణుకమ్మని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మన అందరిదని ఆయన ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కెఆర్ లక్ష్మీకాంతరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు సీనియర్ నాయకులు శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, పొణకలదిన్నె సర్పంచ్ పావని, ఎంపీటిసి జైపాల్‌రెడ్డి, నాగరాజు, రామచంద్రారెడ్డి, గొల్ల వెంకటేష్, సోమలగూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, కైరవాడి జేసి కన్వీనర్ చాంద్ బాష, ప్రకాష్‌రెడ్డి, ఎంపిడిఓ కిరణ్‌మోహన్‌రావు, అగ్రికల్చర్ ఏడి మహమ్మద్ ఖాద్రి, ఎస్ఐ తిమ్మయ ్య, ఏఓ స్రవంతి ఏపీఎం వీరన్న, పంచాయితీరాజ్ శాఖ ఏఈ జయన్న, పంచాయితీ సెక్రెటరీ నౌసన్న, ఏఎస్ఐ ఆనంద్, పోలీస్ సిబ్బంది, భాస్కర్, వీరేష్, రాజు, హనుమంతు తనకల్లుదిన్నె వైసీపీ నాయకులు, కార ్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, సిచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుడు, ప్రజాబలంతో జగనన్న యుద్ధం : ఎమ్మెల్యే

**-300 కుటుంబాలు టిడిపి, జనసేనను వీడి వైసీపీలో చేరిక**



**నంద్యాల క్రైం, మార్చి 1, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన అభివృద్ధి పథకాలు చూసి ఆకర్శితులై టిడిపి, జనసేన 300 కుటుంబాలు శుక్రవారం వైసీపీలో చేరారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని దేవనగర్, ముల్లాన్‌పేట, నూనెపల్లె, ఉప్పరి పేట, ఫరూక్ నగర్ ప్రాంతాల నుండి తండోపతండాలుగా కదలివచ్చి ఎమ్మెల్యే దగ్గరకు చేరుకున్నారు. వైసీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, దేవనగర్ బాష, సుధీర్, అడ్వకేట్ ప్రతాపరెడ్డి, అర్జున్, ఆర్ రవికుమార్, పిల్లి రవికిరణ్, మణికంఠల అధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి సమక్షంలో చేరారు. వీరవందరికి పార్టీ కండువాలు కప్పి సాదారహంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈసందర ్భంగా ప్రతే ్యకంగా అభినందించారు. నవరత్నాలు అర్హులైన వారందరికి అమలుచేయడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లా అయిన తరువాత పట్టణాభివృద్ధిలో భాగంగా కోట్లు వెచ్చించి మెడికల్ కళాశాల, ప్రభుత్వాసుపత్రి, ప్రభుత ్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, ఉర్దు కళాశాల, వసతి గృహాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధికి బాటలు వేశామన్నారు. బ్రతికితే జగన్‌నన్నలాగ ధైర్యంగా బ్రతకాలని శత్రువులందరు ఏకమైన ఒక్కరే ఒంటరిగా పోరాటానికి సిద్ధంగా నిలిచారన్నారు. దేవున్ని, ప్రజలను నమ్ముకొని జగనన్న యుద్ధం చేయాడానికి శ్రీకారం చుట్టారనా న్నరు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి మద్దతు అందించాలని ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖీల్, ఉదయ్, వరణ్, చరణ్, సూరి, మద్దిలేటి, మోహిత్, అరుణపబ్బుషా సైబుద్దిన్, పూరి, పుశేన్, ప్రతాప్, సాయి, జబివుల్లా, అబ్దుల్లా, రఫీ, షబ్బీర్, హార్ష కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.